క్లుప్తంగా

భువనేశ్వరి మాతా ఆలయంలో పారాయణం



పారాయణం చేస్తున్న అగనంపూడి బొర్రమాంబ పారాయణ సేవా కమిటీ బృందం

అగనంపూడి: అగనంపూడికి చెందిన శ్రీ బొర్రమాంబ పారాయణ సేవా సమితి సారథ్యంలో సబ్బవరం మండలం ఆరిపాక గ్రామంలోని మాతా భువనేశ్వరి ఆలయంలో భక్తి శ్రద్ధలతో పారాయణం చేశారు. లలిత సహస్ర పారాయణం, విష్ణు సహస్ర నామ పారాయణంతో భక్తులను పరవశించిపోయారు. కార్యక్రమంలో 50 మంది పారాయణ బృందానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

కొండయ్యవలసలో ఓటర్ల జాబితా సవరణ సర్వే



ఓటర్ల వివరాలు పరిశీలిస్తున్న బీఎల్‌వోలు

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు కొండయ్యవలస వార్డు సచివాలయ పరిధిలో ఓట్ల పరిశీలన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రస్తుతం నివాస ప్రాంతాల్లో ఎవరు ఉంటున్నారు, జాబితాలో ఉన్న వ్యక్తులు చిరునామాల్లో ఉన్నారో లేదా పరిశీలించారు. కార్యక్రమంలో బీఎల్‌వో లావణ్య, బూత్ కన్వీనర్లు బలిరెడ్డి శ్రీను, బండారు చందు రమేష్ తదితరులు పాల్గొన్నారు. 79వ వార్డులోని అగనంపూడి, శాంతినగర్, శనివాడ ప్రాంతాల్లోని ఆరు బూతుల్లో ఓటర్లు పరిశీలన జరిగింది. డిప్యూటీ కలెక్టర్ లక్ష్మారెడ్డి, సూపర్‌వైజర్ దిలీప్‌కుమార్, బూత్ కన్వీనర్లు సింగిడి సింహాచలం, జగదీష్, వెంకటరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సత్యసాయి నగర సంకీర్తన



అగనంపూడి పునరావాసకాలనీలో నగర సంకీర్తన చేస్తున్న సత్యసాయి భక్తులు

అగనంపూడి: అగనంపూడి, ఉక్కునగరం సత్యసాయి భజన మండలి సారథ్యంలో అగనంపూడి నిర్వాసితకాలనీల్లో నగర సంకీర్తన చేపట్టారు. భగవాన్ సత్యసాయి జయంత్యుత్సవాలను పురస్కరించుకొని పెదమడక సంపత్ వినాయక ఆలయం నుంచి ప్రారంభించి సెక్టార్-1,2,3 కాలనీలతోపాటు పరిసర ప్రాంతాల్లో నగర సంకీర్తనలు చేశారు. సత్యసాయి భజన మండలి ప్రతినిధులు, మహిళలు, విద్యార్థులతో భక్తి పాటలు ఆలపించారు. ఉక్కునగరం సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జి.రామకృష్ణ సారథ్యంలో చేపట్టిన కార్యక్రమంలో విందల పైడినాయుడు, మోటూరి రమణ, బి.సత్యనారాయణ, వి.నారాయణరావు, బి.వి.సుబ్బారావు, వి.వరహాలు, డాక్టర్ రామారావు, కె.జలక్ష్మి, పి.పంకజం, త్రివేణి, సత్యవతి పాల్గొన్నారు.

టీటీడీ సన్నాయి విద్వాంసులకు సత్కారం



టీటీడీ సన్నాయి విద్వాంసులును సన్మానిస్తున్న చంద్రమౌళి దంపతులు

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో బాలాజీకు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం స్వామికి పుష్పార్చన, సహస్ర నామార్చన, నక్షత్రహారతి, కుంభహారతి పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ దేవస్థానం సన్నాయి విద్వాంసులు ఆర్.భీమారావు, సహ వాయిద్య కళాకారులు కె.కృష్ణారావు, కె.రమణ, ఎల్.లోకేషలను షీలానగర్‌కు చెందిన మాజీ కాంట్రాక్టర్ సీహెచ్.చంద్రమౌళి, లక్ష్మీ దంపతులు సత్కరించారు. ఎస్టీబీఎల్ అధినేత గుత్తికొండ బాలాజీ పాల్గొన్నారు.

● గాజువాకలో క్రైస్తవ సంఘాల శాంతిర్యాలీ

మణిపూర్ ఘటన భారత జాతికే అవమానం



శాంతి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ నేత జాన్ వెస్లీ తదితరులు

గాజువాక : మణిపూర్‌లో మూడు నెలలుగా సాగుతున్న మారణహోమం భారత జాతికే అవమానమని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఈ సంఘటనను నిరసిస్తూ గాజువాక ప్రాంత క్రైస్తవ సంఘాలు, ముస్లిం ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం శాంతిర్యాలీ నిర్వహించారు. అనంతరం పాతగాజువాక జంక్షన్ జాతీయ రహదారిపై మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ మారణ హోమంలో 175 మంది ప్రాణాలు కోల్పోయారని, 60వేల మంది నిరాశ్రయులైనట్టు తెలుస్తోందని అన్నారు. అనేక గ్రామాల ప్రజలు ఊళ్లు విడిచి వెళ్లిపోయిన సంఘటనలు భారత జాతిని దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితి మునుపెన్నడూ ఏ రాష్ట్రంలోను జరగలేదన్నారు. ఈ మారణ హోమాన్ని ఆపడం కోసం కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు భారతదేశంలో జరగడంవల్ల ప్రపంచ దేశాల్లో భారత్ చులకన అవుతుందన్నారు. ముస్లిం వ్యతిరేకి అని, క్రైస్తవ వ్యతిరేకి అని భారతదేశంపై ముద్ర పడితే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ మాట్లాడుతూ మణిపూర్‌లో క్రైస్తవుల చర్చిలు, క్రైస్తవుల ఆస్పత్రులు, క్రైస్తవ పాఠశాలలు, క్రైస్తవుల ఆస్తులపై ఉద్దేశపూర్వక దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ మారణ హోమం వెనుక సామాజిక, ఆర్థిక, రాజకీయ కోణాలు ఉన్నాయన్నారు. భారతదేశ ప్రజాస్వామ్యానికి ఇది హాని కలిగించే అంశమని పేర్కొన్నారు. కుకీలు, నాగాలు తమ జీవన విధానం కోసం, తమ హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతుంటే కొంతమంది మైతీలు దీన్ని మతపరమైన అంశంగా పరిగణిస్తున్నాయని, ఇది విచారకరమని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యురాలు, బాక్సర్ మేరీ కోమ్, అంగన్సాన్ సూకీ వంటి వీరవనితలుగల మణిపూర్‌లోనే మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడం అత్యంత జుగుప్సకరమని అన్నారు. ఒక మహిళ రాష్ట్రపతిగా ఉన్న దేశంలో షెడ్యూల్డ్ తెగల మహిళలపై దాడులు అనుచితమని పేర్కొన్నారు. ఈ దాడులపై కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ ప్రభుత్వం ప్రేక్షకపాత్రను విడనాడాలని కోరారు. అక్కడ ప్రజలమధ్య సయోధ్య కుదిర్చి శాంతియుత పరిస్థితులను పునరుద్ధరించాలన్నారు. వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు రెవరెండ్ అద్దేపల్లి రవిబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సంఘాల నాయకులు బిల్లీ గ్రహం, ఎం.డేవిడ్‌రాజ్, సంపూర్ణం, వై.డేవిడ్‌రాజ్, సీహెచ్.సతీష్, ధనరాజ్, ప్రేమ్‌రాజ్, విజయ్‌దాస్ డేవిడ్‌రాజ్, ముస్లిం పెద్దలు షౌకత్ అలీ, అలీ తదితరులు పాల్గొన్నారు.

పోర్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



గంగవరం పోర్టు కార్మికులకు నగదు అందజేస్తున్న ఉక్కు ప్యాక్టరి నిర్వాసితుల సంఘం నాయకులు

పెదగంట్యాడ : అదానీ గంగవరం పోర్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 34 రోజులుగా నిరవధిక దీక్షలు చేస్తున్నా యాజమాన్యం స్పందించకపోవడం సరికాదని ఉక్కు ప్యాక్టరీ నిర్వాసితుల సంఘం నాయకులు అన్నారు. గత నెల రోజులుగా విధులకు వెళ్లకపోవడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంగవరం పోర్టు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షా శిబిరాన్ని ఆదివారం వారు సందర్శించారు. కార్మికులకు మద్దతు ప్రకటించారు. అలాగే రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొందేశి సత్యారావు,గొందేశి మహేశరరెడ్డి, పులి రమణారెడ్డి, గంట్యాడ గురుమూర్తి, గొందేశి ప్రభాకర్ రెడ్డి,గొందేశి సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పోషణతో ఆరోగ్యం



గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తున్న ధర్మాల శ్రీను తదితరులు

పెదగంట్యాడ: వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వైఎస్సార్ సీపీ 64వ వార్డు అధ్యక్షుడు ధర్మాల శ్రీను అన్నారు. కొంగపాలెంలో సంపూర్ణ పోషణ పథకం కింద టేక్ హోం రేషన్ కిట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ పోషణ కిట్లతో గర్భిణులు, బాలింతలకు పూర్తి ఆరోగ్యం సిద్ధిస్తుందని చెప్పారు. గర్భిణుల ఆరోగ్య సమతుల్యత కోసం బలవర్ధక ఆహారాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ బృహత్తర పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి రోజూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి పోషకాహారం తీసుకోవడానికి గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇంటికే పోషకాహారాన్ని అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కోరాడ సన్యాసిరావు, ధర్మాల హరీష్,నక్క రమణారెడ్డి,కోరాడ కూమార్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణుల ఆరోగ్యానికి పెద్దపీట



వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

అగనంపూడి: గర్భిణులు, బాలింతలు, శిశువుల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి జగన్ అధిక ప్రాధాన్యతనిస్తున్నారని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి.పూర్ణానందశర్మ, 79వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ అప్పికొండ మహాలక్ష్మినాయుడు అన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని 79వ వార్డు అగనంపూడిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లల్లో రక్తహీనత లేకుండా చేయడం కోసం ఈ పథకం దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ ఆర్.శ్రీనివాసరావు, నాయకులు జెర్రిపోతుల సమర, మామిడి శ్రీను, తమ్మిన శ్రీహర్ష, బొబ్బరి సూరి అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

సంగీతంతో మానసిక ప్రశాంతత



స్టీల్‌ప్లాంట్ సీవీవో కరుణరాజుకు మొక్క అందజేస్తున్న విస్కా ప్రతినిధులు

ఉక్కునగరం: మధురమైన సంగీతంతోనే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని స్టీల్‌ప్లాంట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (సీవీవో) ఐఎఎస్ డాక్టర్ ఎస్. కరుణరాజు అన్నారు. విస్కా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆంధ్రకేసరి కళాక్షేత్రంలో ప్రముఖ దర్శకులు కె. విశ్వనాథ్, లలిత సంగీత దర్శకులు మహాభాష్యం చిత్తరంజన్‌ల సంస్మరణార్థం ఏర్పాటు చేసిన సినీ, లలిత సంగీత విభావరి మధురంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని సీవీవో ముఖ్య అతిథిగా జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. సినీ, లలిత గీతాలతో ఇటువంటి సంగీత విభావరిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఏయూ విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ మండపాక శారద మాట్లాడుతూ నగరానికి దీటుగా ఉక్కునగరంలో కూడా చక్కని సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఘనత విస్కాకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో విస్కా అధ్యక్షులు నేమాని శ్రీనివాసశర్మ, కార్యదర్శి ఎ. కేశవరావు, సభ్యులు ఎ.వి.ఎస్.ఎస్. శర్మ, జి.ఎస్.ఆర్. కిషోర్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆత్మీయ సమ్మేళనం

అక్కిరెడ్డిపాలెం: శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం గవరజగ్గయ్యపాలెంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో సేవా సంఘం అధ్యక్షుడు, గురుస్వామి అదపాక వెంకటరమణ మాట్లాడుతూ శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘాన్ని 2003 ఆగస్టులో స్థాపించామని, 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సభ్యుల ఆత్మీయసమ్మేళనం నిర్వహించినట్టు చెప్పారు. కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలపై వినతుల వెల్లువ



ఎంపీ ఎంవీవీ, ఎమ్మెల్యే నాగిరెడ్డి, డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్‌లకు వినతిపత్రం అందజేస్తున్న ప్రజా సంఘాల నేతలు

అగనంపూడి: దువ్వాడ రైల్వే స్టేషన్‌లో పలు సమస్యలు పరిష్కరించాలని, అదనపు వసతులు కల్పించాలని కోరుతూ పలు ప్రజా సంఘాలు, గ్రామ సంఘాలు ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, జీ.వీ.ఎల్ నరసింహారావు, డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్‌లకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ద్వారా వినతులు అందజేశారు. దువ్వాడ రైల్వేస్టేషన్‌లో కరెంట్ రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, రిజర్వేషన్ సమయంలో బెర్త్‌ల, సీట్ల ఖాళీల కేటాయింపు కోసం దువ్వాడ, విశాఖ, విజయనగర్ రైల్వేస్టేషన్లను ప్రిన్సిపల్ క్లస్టర్ల జాబితాలో చేర్చాలని, ఒకటి, నాలుగో నంబర్ ప్లాట్ ఫామ్ వైపు ఉన్న రెండో మార్గాన్ని మళ్లీ తెరిపించాలని కోరారు. ప్రీపెయిడ్ ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని, ప్లాట్‌ఫామ్‌లపై షెల్టర్లను విస్తరించాలని, పార్కింగ్ షెడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. దువ్వాడ రైల్వే స్టేషన్ ద్వారా ప్రయాణం చేసే ప్రయాణికుల సంఖ్య రెట్టింపు అవుతుండడం వల్ల రెండు నిమిషాల హాల్ట్ సరిపోనందున ఐదు నిమిషాలకు పెంచాలని దువ్వాడ రైల్వేస్టేషన్ యూజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కె.ఈశ్వర్, వి.జాషువలు కోరారు.

● అగనంపూడి పునరావాస కాలనీల నుంచి జేఎన్ఎన్‌యూఆర్ఎం, జీవీఎంసీ, హుద్‌హుద్ కాలనీలకు సమీప మార్గంగా ఉన్న తారివానిపాలెం రహదారిలో ఉన్న మూడుగుడుల అండర్ పాత్ వంతెన విస్తరించాలని అగనంపూడి అఖిల పక్షాల నాయకులు కొలిపాక అప్పారావు, బలిరెడ్డి సత్యనారాయణ, తోకాడ రాము, మోటూరి వెంకటరమణ, మజ్జి శ్రీను కోరారు.

● దువ్వాడ సెక్టార్-2 గ్రామానికి చెందిన శ్మశానం దువ్వాడ రైల్వేస్టేషన్ వల్ల రెండున్నర కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తున్నందున గ్రామాన్ని ఆనుకొని స్థలాన్ని కేటాయించాలని లేదా అండర్ గ్రౌండ్ వే ఏర్పాటు చేయాలని రైల్వే క్రాసింగ్ వద్ద పాదచారుల రాకపోకలకు అనుమతినివ్వాలని దువ్వాడ సీతారామాంజనేయ సంక్షేమ సేవా సంఘం, గ్రామ పెద్దలు ఎంపీలు, డీఆర్ఎంలకు నాయకులు గుండాను వెంకటరమణ, చేబోలు వెంకటరమణ, సరిపల్లి అప్పారావు, గుండాను నానాజీ, రాజు తదితరులు కోరారు.

● దిబ్బపాలెం సమీపంలోని అండర్ బ్రిడ్జిని ప్రజల రాకపోకలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని, వాహనాల రాకపోకలకు వీలుగా విస్తరించాలని, ఫ్లైఓవర్ వంతెన నిర్మించి 40వేల మంది ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని ఎంపీలు ఎంవీవీ, జీవీఎల్‌లను గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ద్వారా వైఎస్సార్‌సీపీ నాయకులు చొప్పా నాగరాజు, గుర్రం శ్రీను, యలమం చిలి అప్పారావు, నమ్మి ప్రసాద్, యలమంచిలి కృష్ణ ప్రసాద్‌లు కోరారు.

● వడ్లపూడి రైల్వే క్రాసింగ్ వంతెన వద్ద అసంపూర్తిగా వదిలేసిన ఫ్లైఓవర్ వంతెనను పూర్తి చేసి వేలాది మంది ప్రయాణికుల రైల్వే క్రాసింగ్ వంతెన సమస్యను తీర్చాలని వైఎస్సార్ సీపీ నాయకులు బొడ్డ గోవింద్, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు కోరారు.

ఘనంగా ఎంపీ మోపిదేవి జన్మదినం



మోపిదేవికి శుభాకాంక్షలు తెలుపుతున్న అగ్నికుల క్షత్రియ సేవా సంఘం ప్రతినిధులు

పెదగంట్యాడ: రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ జన్మదిన వేడుకలను అగ్నికుల క్షత్రియ సేవా సంఘం ప్రతినిధులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మోపిదేవిలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద మోపిదేవితో కేక్ కట్ చేయించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లవసేన రాష్ట్ర అధ్యక్షుడు కొల్లాటి బాబూరావు, విశాఖ జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్, కోశాధికారి, సమ్మిడి ఆనందరావు, నాగేటి లలితా నారాయణమూర్తి, హరికృష్ణ, నాగబాబు పాల్గొన్నారు.

ఎస్‌సీసీ సభ్యుడు అప్పారావుకు సత్కారం

అగనంపూడి: దువ్వాడ రైల్వేస్టేషన్ కన్సల్టెన్సీ కమిటీ సభ్యుడిగా నియమితులైన అగనంపూడికి చెందిన ఉక్కు విశ్రాంత ఉద్యోగి కొలిపాక అప్పారావును స్టీల్ పద్మశాలి సంఘం సత్కరించింది. ఈ సందర్భంగా జిల్లా చేనేత సంఘం అధ్యక్షుడు పప్పు రాజారావు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వ్యక్తిత్వం ఉన్న అప్పారావుకు తగిన గుర్తింపు దక్కడం సంతోషంగా ఉందన్నారు. సన్మాన గ్రహీత అప్పారావు మాట్లాడుతూ సేవలను గుర్తించి తనకు అవకాశం కల్పించిన ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సంఘ నాయకులు పుట్టా శ్రీనివాసరావు, అప్పారావు, స్వర్ణపూడి ఈశ్వరరావు, గుదే సుశీలా గజేంద్రరావు, పొన్నగంటి కొండలరావు, బేతా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం



స్నేహితులకు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కడుతున్న బీహెచ్‌పీవీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు



స్నేహితుల దినోత్సవం సందర్భంగా గాజువాక హైస్కూల్ పూర్వ విద్యార్థుల సందడి

గాజువాక : స్నేహితుల దినోత్సవం గాజువాకలో ఆదివారం ఘనంగా జరిగింది. సెల్ ఫోన్ సందేశాలు, గ్రీటింగ్ కార్డులతో శుభాకాంక్షలు చెప్పుకోవడమే కాక, పలువురు పూర్వ విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. స్నేహితుల దినోత్సవం కేక్‌లను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. బీహెచ్‌పీవీ స్కూల్, గాజువాక హైస్కూల్, గాంధీగ్రామ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు తమ స్నేహితులతో వేర్వేరు కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

ప్రైవేటు పాఠశాలలకు బలమైన సంఘం అవసరం



జిప్సాకు అప్సా గుర్తింపు పత్రాలను అందజేస్తున్న దృశ్యం

గాజువాక : రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేందుకు బలమైన సంఘం అవసరమని రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల సంఘం (అప్సా) చైర్మన్ వి.సుందరరామ్ అన్నారు. గాజువాక ప్రాంత ప్రైవేటు పాఠశాలల సంఘం (జిప్సా)ను తమ సంఘానికి అనుబంధంగా గుర్తిస్తూ ఆదివారం సంబంధిత పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అప్సాను బలోపేతం చేయడంలో భాగంగా జిప్సాను తమ సంఘం అనుబంధ సంస్థగా గుర్తించామన్నారు. ప్రైవేటు పాఠశాలల సమస్యలు, ప్రీ ప్రైమరీ తరగతుల గుర్తింపు, ట్యాక్స్‌లు, పుస్తకాలు, సిలబస్ తదితర అంశాలను ఆయన సంఘం సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో అప్సా, జిప్సా నాయకులు ఎం.జనార్థన్, జె.సోమశేఖర్, సింహాచలం, పాలవలస భాస్కరరావు, బి.శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, జగ్గారావు, శోభన్‌బాబు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

అప్సా జిల్లా కార్యదర్శిగా భాస్కరరావు

అప్సా జిల్లా కార్యదర్శిగా స్థానిక భాస్కర్ విద్యానికేతన్ కరస్పాండెంట్ పాలవలస భాస్కరరావు నియమితులయ్యారు. ప్రస్తుతం జిప్సా అధ్యక్షుడిగా ఉన్నారు. తమ సంఘానికి అప్సా అనుబంధ సంఘంగా గుర్తింపునిచ్చిన అనంతరం ఆయనను ఆ సంఘానికి విశాఖ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ అప్సా రాష్ట్ర చైర్మన్ సుందరరామ్ ఉత్తర్వులను జారీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాస్కరరావు సేవలు జిల్లా అంతటా అవసరముందన్నారు. అనంతరం భాస్కరరావును జిప్సా సభ్యులు ఘనంగా సత్కరించారు.

పవర్ లిఫ్టింగ్ రిఫరీ లక్ష్మికి సత్కారం



అండిబోయిన లక్ష్మిని సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి

పెదగంట్యాడ: నేషనల్ పవర్ లిఫ్టింగ్ రిఫరీగా నియమితులైన అండిబోయిన లక్ష్మిని ఆదివారం సత్కరించారు. మోహన్ సెకండరీ స్కూల్ అధినేత మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి హాజరయ్యారు. శాలువతో సత్కరించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ డేనియల్ కుమార్, కార్పొరేటర్లు ఉరుకూటి చందు, దల్లి గోవింద్, ఏజీ స్టాలిన్, సీఐటీయూ నాయకుడు రామారావు, రామస్వామి, రమేష్‌కుమార్, రుక్మాకర్‌రావు, బి.అప్పారావు, అండిబోయిన అప్పారావు, దొడ్డి రమణ, వెంపాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు అధికారి కుటుంబానికి న్యాయం చేయాలి



ఫిర్యాదు పత్రాన్ని చూపిస్తున్న బాధితురాలు తాతారావు భార్య బంగారమ్మ, రామ అప్పారావు

అగనంపూడి: విధి నిర్వాహణలో మరణించిన ఉక్కు అధికారి ఎస్.తాతారావు విషయంలో ఉక్కు యాజమాన్యానికి ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తూ రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్‌కు సమాచార హక్కు చట్టం ఉద్యమకర్త పట్నా రామ అప్పారావు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఆదివారం అగనంపూడిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 2017 జూలై 11న డ్యూటీకి వెళ్లిన తాతారావు విభాగం సమీపంలో మృతిచెందారన్నారు. నాలుగు రోజుల తరువాత మృతదేహం ఉక్కు కర్మాగారంలో దొరికినా ఆన్‌డ్యూటీగా చూపించకుండా అధికారులు తప్పుడు నివేదికలతో తాతారావు కుటుంబానికి అన్యాయం చేశారని, ఈవిషయంలో ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ అధికారులు యాజమాన్యానికి వత్తాసు పలుకుతుండడంపై వారు ఫిర్యాదు చేశారు. తాతారావు కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకంతో న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు కాసా పద్మరాజు పాల్గొన్నారు.

'ఉక్కు పోరాటంలో అంతిమ విజయం కార్మికులదే..'



906వ రోజు ఉక్కు దీక్షలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కు పోరాటంలో విజయం కార్మికులదేనని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న దీక్షలు ఆదివారం నాటికి 906వ రోజుకు చేరుకున్నాయి. పలు విభాగాల కార్మికులు దీక్షలో పాల్గొని కేంద్రానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉక్కు కార్మిక వర్గం మొక్కవోని దీక్షతో నిరసన చేస్తున్న కేంద్రప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఉక్కు పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ ధర్నా

పెదగంట్యాడ: చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా పోలీసులపై దాడి చేయించిన నారా చంద్రబాబునాయుడు చర్యలను నిరసిస్తూ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పెదగంట్యాడ జంక్షన్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు ధర్నా చేయనున్నామని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శనివారం తెలిపారు. ఈ ధర్నాకు వార్డు కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జిలు, వార్డు అధ్యక్షులు, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

IN THE HIGH COURT OF JUDICATURE OF ANDHRA PRADESH : AT AMARAVATHI
Criminal Petition No.5892 of 2013
Between :
Sri Joga Sitaram and another ... Petitioner
AND
The State of Andhra Pradesh rep. by its Public Prosecutor and another ... Respondents

NOTICE

To
Smt. Chandana Paila, D/o. Paila Gopi, aged about 42 years, R/o. 80, Granville Road, Uxbridge, UB10 9 AF, U.K.
Temporary address :
Flat No.FF-2, 5th Floor, Block-II, SS Towers, P.M.Palem, Visakhapatnam, Andhra Pradesh.

My clients Sri Joga Sitaram and another filed CRLP.No.5892 of 2013 on the file Hon'ble High Court of Andhra Pradesh at Amaravathi seeking to quashing of the C.C.No.62 of 2012 on the file of the Hon'ble I Additional Chief Metropolitan Magistrate at Visakhapatnam in F.I.R. 402/2011 dated 09-11-2011 at P.M. Palem Police Station, in the complaint made by you. The High Court by order dated 04-07-2023 directed me to take steps for service of notice to you. As all postal notices sent returned and as you left without any forwarding address. In view of the same, this notice is being published in Visakhapatnam Edition of Sakshi Daily Newspaper. You are therefore called upon to appear before the High Court in person or be represented through a Counsel on 28-08-2023 at 10:30 AM or any day thereafter, failing which orders will be passed in the above petition without any further notice to you.

Srinivas Basava, Advocate
H.No. 57-14-2/1, Road No.1,
New Postal Colony, Vijayawada-520010
Mobile : 98497 45707